తెలుగు కళా రూపాలు.. సాహిత్య సౌరభాలు

1. హైదరాబాద్ స్వదేశీ సంస్థానంలో ఒక ప్రత్యేక సాంస్కృతిక ప్రాంతంగా విలసిల్లిన తెలంగాణ ప్రాంత భౌగోళిక, సాంస్కృతిక విశిష్టతలను తెలపండి?

జవాబు: తరతరాల సుదీర్ఘ చరిత్రలో తెలంగాణ తన కంటూ ఒక ప్రత్యేకమైన సంస్కృతి, వారసత్వాలను సంపాదించుకుంది. హైదరాబాద్ సంస్థానంలో తెలంగాణ, మరఠ్వాడ, కన్నడ భాషా ప్రాంతాలు అంతర్భాగంగా ఉండేవి. వీటిలో తెలంగాణ కొన్ని ప్రత్యేకతలతో విశిష్ట ప్రాంతంగా ఉండేది.

ప్రధాన విశిష్టతలు

ఎ. భౌగోళిక-నైసర్గిక విభిన్నతలు

- తెలంగాణ ప్రాంతం భౌగోళికంగా తూర్పు, పశ్చిమ కనుమల ప్రాంతాన్ని, పీఠభూమిని, నదులను కలిగి ఉంది. నైసర్గిక ఉప ఉష్ణమండల ప్రాంతంగా ప్రసిద్ధి చెందింది. ఆదర్శ జీవనానికి అనువైన ఉష్ణం, శీతలం ఉంది. గాలిలో తేమ శాతం తక్కువగా ఉంటుంది.
- తూర్పు కనుమలు పశ్చిమంగా దక్కన్ పీఠభూమి ఉంది. ఈ పీఠభూమి హైదరాబాద్, వరంగల్, ఖమ్మం మధ్య ప్రాంతంలో సముద్ర మట్టానికి 700 మీ ఎత్తులో వ్యాపించి ఉంది. కృష్ణా, గోదావరి నదులు, వాటి ఉప నదులు పీఠభూమిలో ఎక్కువగా ప్రవహిస్తాయి. ఆదిలాబాద్, కొత్తగూడెం ప్రాంతాల్లో బొగ్గు, నిజామాబాద్, ఖమ్మం, వరంగల్ తదితర ప్రాంతాల్లో ఇనుప ఖనిజం విరివిగా లభించడం వల్ల ఈ సహజ వనరులు తెలంగాణ ప్రాంతాన్ని సుసంపన్నంగా తీర్చిదిద్దడానికి ఎంతో ఉపకరిస్తాయి.

బి. సాంస్కృతిక వైవిధ్యం

- హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ ప్రాంతంలో సాంస్కృతిక వైవిధ్యత ఎక్కువగా ఉండేది. అధిక సంఖ్యాకులు హిందువులు అయినప్పటికీ పాలకులు ముస్లింలు కావడంతో హిందూ, ముస్లిం మిశ్రమ సంస్కృతి విలసిల్లేది. ప్రజలు మాట్లాడే భాషలో, యాసలో ఉర్దూ పదాలు ఎక్కువగా కనిపిస్తాయి.
- తెలంగాణ ప్రాంత ప్రజల ఆహారపు అలవాట్లు, వస్త్రధారణల్లో మిశ్రమ సంస్కృతి, పండుగలు, మత విశ్వాసాలు, ఆచారాలు, వ్యవహారాలు, విలువల్లో భిన్నత్వం కనిపిస్తుంది. గిరిజన తెగల్లో ప్రత్యేక పండుగలు, జాతరలు, తెగల పంచాయతీలు బలంగా ఉండేవి. సమ్మక్క సారక్క, ఏడుపాయల జాతరల్లో లౌకికవాదం ఫరిడవిల్లేది. ఈ విధంగా తెలంగాణలో హిందూ-ముస్లిం, ఉత్తర-దక్షిణ భారతదేశ సంస్కృతులు, గ్రామీణ గిరిజన సంస్కృతులు సహజీవనం చేసేవి.

సి. భాషా వైశిష్ట్యం

- భారతదేశంలో అనేక భాషలకు సమగ్ర వికాసం లభించక పూర్వమే తెలంగాణ ప్రాంతంలో సాహిత్య సౌరభాలు వెల్లివిరిసి ప్రాంత విశిష్టతలను లోకానికి చాటాయి. ఇక్కడి ప్రజలు మాట్లాడే భాష, యాస తెలంగాణ ప్రజల ప్రత్యేక అస్థిత్వాన్ని తీసుకొచ్చాయి. తెలంగాణలో మాట్లాడే మాటలు, పాడే పాటలు, పాటించే ఆచారాలు దేశీయతను సంతరించుకుని వీటి నుంచి పల్లెపదాలు, సామెతలు వాడుకలోకి వచ్చాయి.
- తెలుగు భాషా వికాసానికి తెలంగాణ పుట్టినిల్లు. ఆదికవి నన్నయ్య కంటే ముందుగానే పాల్కురికి సోమనాథుడు బసవపురాణాన్ని రచించి ఘనత సాధించాడు. మహాభాగవతాన్ని రచించిన బమ్మెర పోతన తెలంగాణ బిడ్డనే. మల్లినాథ సూరి, కొరివి గోపరాజు, గోన బుద్ధారెడ్డి తదితరులు తెలంగాణ దేశీయ మాండలికానికి తమ కావ్యాల్లో ప్రాధాన్యమిచ్చారు.
- తెలంగాణలో మొక్కజొన్నలు, వరి, చెరకు, పప్పుధాన్యాలు ఎక్కువగా సాగవుతాయి. తెలంగాణ వారి ఫలహారాల్లో చకినాలు, చేగోళ్లు, గరిజెలు, అరిసెలు, నేతి సల్లి ముద్దలు, పేనీలు, కారప్పూస, సర్వపిండి, గుడాలు మొదలైనవి ఉంటాయి. కిచిడీ, పోపన్నం, జొన్నరొట్టె, జొన్న గటుక, పరాటా మొదలైనవి ఆహారంగా స్వీకరిస్తారు.
- ప్రాపంచిక వ్యవహారాల్లో అన్యాయాల పట్ల అసహనం, పోరాట స్వభావం తెలంగాణలో ఎక్కువగా కనిపిస్తుంది. ప్రధానంగా ప్రజల్లో న్యాయ విచక్షణ, సహజ న్యాయ అవగాహన ఎక్కువగా ఉంటుంది. అందువల్ల తెలంగాణ సమాజం ఎన్నో పోరాటాలకు, ఉద్యమాలకు పురిటి గడ్డగా పేరుగాంచింది.

2. తెలంగాణ సంస్కృతిలోని విశిష్ట లక్షణాలను తెలపండి?

జవాబు:

- తెలంగాణ ప్రాంతంలో వివిధ సంస్కృతుల కలయికతో ఒక మిశ్రమ సంస్కృతి ఆవిర్భవించింది. వివిధ సాంస్కృతిక అంశాలైన విలువలు, సంప్రదాయాలు, అలవాట్లు, జీవన విధానం, ఆచార వ్యవహారాల్లో వైవిధ్యత, ఏకత్వం రెండూ కనిపిస్తాయి. భిన్న సంప్రదాయాలు, ఆచారాలు ఉన్నప్పటికీ వివిధ మత సంప్రదాయాల మధ్య అనుబంధం కనిపిస్తుంది. ముస్లింల పీర్ల పండుగలో, ఉర్సులలో హిందువులు పెద్ద ఎత్తున పాల్గొనగా, హోలీ పండుగలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొంటారు.
- **ప్రకృతి ఆరాధన:** తెలంగాణ సంస్కృతిలో ప్రకృతి ఆరాధన అంతర్భాగం నదులను, చెట్లను, గుట్టలను, సూర్యచంద్రులను ఆరాధిస్తారు. బతుకమ్మ, బొడ్డెమ్మ, నాగుల చవితి, పోలాల అమావాస్య తదితర పండుగలు ప్రకృతి ఆరాధన ఆధారంగా సంస్కృతిలో అంతర్భాగమయ్యాయి.
- **సమష్టి జీవనం:** తెలంగాణ సంస్కృతిలో సమష్టి జీవనం కుటుంబ విలువలు ఎంతో ప్రాధాన్యం వహిస్తాయి. కొన్ని సాంఘిక, ఆర్థిక కారణాల వల్ల వ్యక్తిగత కుటుంబాలు అవతరిస్తున్నప్పటికీ ఉమ్మడి కుటుంబ వాతావరణం ఇప్పటికీ ప్రస్ఫుటంగా రాఖీ పౌర్ణమి, ఒడి బియ్యం వంటి వాటిలో కనిపిస్తాయి.
- **కళా రూపాలు:** తెలంగాణకు కొన్ని ప్రత్యేక విశిష్ట కళా రూపాలున్నాయి. వీటిలో వీధి బాగోతాలు, హరికథ, ఉయ్యాల పాటలు, తోలుబొమ్మలాటలు బహురూపుల ఆటలు తదితర కళలున్నాయి. ఈ ప్రాంతంలో ఆడే ఆటల్లో చిర్రెగోనె, చెడుగుడు, దాగుడు మూతలు, పచ్చీసు, కచ్చకాయలు, తొక్కుడు బిళ్ల మొదలైనవి ఇప్పటికీ కొన్ని చోట్ల కనిపిస్తాయి.
- **వస్త్రధారణ:** తెలంగాణ సంస్కృతిలో భాగమైన ఆహారపు అలవాట్లు, వస్త్రధారణ పద్ధతుల్లో దేశీయత ఉట్టిపడుతుంది. తెలంగాణ వివిధ సాహితీ ప్రక్రియల్లో లోకానికి అందించి, దాని విశిష్టతలను తెలిపారు.
- **చారిత్రక ప్రత్యేకతలు:** హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ ప్రాంతం ఎన్నో గొప్ప రాజవంశాల చేత పరిపాలించబడింది. అనేక రాజవంశాలు తెలంగాణలోని అనేక ప్రాంతాలను తమ రాజధానులుగా చేసుకొని పరిపాలించాయి. మౌర్యుల పతనం తర్వాత శాతవాహనులు కరీంనగర్ జిల్లాలోని గోదావరి నది తీరంలో గల కోటి లింగాలను రాజధానిగా, రాష్ట్రకూటులు కీసరగుట్ట రాజధానిగా పాలించారు. తర్వాత బాదామి చాళుక్యులు, రాష్ట్రకూటులు, కళ్యాణి చాళుక్యులు తెలంగాణ ప్రాంతాన్ని పాలించారు. 11వ శతాబ్దంలో వరంగల్ రాజధానిగా కాకతీయులు, కుతుబ్‌షాహీలు, అసఫ్‌జాహీలు గోల్కొండ కోట నుంచి పాలన కొనసాగించాయి. ఇదే విధంగా రాణి రుద్రమదేవి, రాణి శంకరమ్మ వంటి మహిళా నాయకురాళ్లు రాజ్యాలు పాలించిన ఘనత తెలంగాణ ప్రాంతానిది.

1. తెలంగాణ ఉద్యమంలో భాగంగా నడిచిన సాంస్కృతిక పునరుజ్జీవనం

- సీమాంధ్ర పాలక వర్గాలు రుద్దిన ఆధిపత్య సంస్కృతి వల్ల తెలంగాణ సంస్కృతి నిర్లక్ష్యానికి, అణచివేతకు గురైంది. తెలంగాణ ఉద్యమానికి కారణమైన 60 అంశాల్లో ఇది కూడా ముఖ్యమైనది.
- ఈ నేపథ్యంలో 1996 నుంచి మొదలైన మలిదశ ఉద్యమంలో తెలంగాణ సంస్కృతిని, చరిత్రను కాపాడుకొని పునరుజ్జీవింప జేసుకోవాలనే ఆలోచనలు మొదలయ్యాయి. అనేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.
- తెలంగాణ జానపద కళలను పునరుద్ధరించి వాటిని ఉద్యమానికి వాడుకోవాలనే స్పృహలో 2002లో రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో 'తెలంగాణ ధూం-ధాం' ఏర్పడింది. ఈ సంస్థ క్రమంగా ప్రదర్శనలు నిర్వహిస్తూ ప్రతి గ్రామంలోనూ తెలంగాణ కళలకు, ఉద్యమ భావజాలానికి విస్తృత ప్రచారం కల్పించింది. 'ధూం-ధాం' కారణంగా అజ్ఞాతంగా ఉన్న వేలాది కళాకారులు వెలుగులోకి వచ్చారు.
- ఏపీ చరిత్ర రచనలో తెలంగాణ చరిత్ర నిర్లక్ష్యానికి గురైంది. ఈ క్రమంలో తెలంగాణ చరిత్రను వెలుగులోకి తెచ్చేందుకు సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, సంగిశెట్టి శ్రీనివాస్, శ్రీధర్, దేశ్‌పాండే తదితరులు 'తెలంగాణ హిస్టరీ సొసైటీ' (2007)ని స్థాపించారు. ఎన్నో గ్రంథాలను ప్రచురించి తెలంగాణ చరిత్రను వెలుగులోకి తెచ్చారు.
- తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనంలో భాగంగా 2008లో కల్వకుంట్ల కవిత స్థాపించిన 'తెలంగాణ జాగృతి' సంస్థ కూడా కీలక పాత్ర పోషించింది. ప్రాచీన తెలంగాణ శాసనాలను వెలుగులోకి తేవడం, తాళపత్ర ప్రతులను సేకరించడం వంటి లక్ష్యాల్లో పని చేసింది. మరోపక్క బతుకమ్మకు విస్తృత ప్రచారం కల్పించింది.
- తెలుగు సాహిత్యంలో తెలంగాణ సాహిత్యానికి తగిన గుర్తింపు లభించలేదనే ఉద్దేశంతో ఎన్నో సాహిత్య వేదికలు తెలంగాణ సాహిత్యాన్ని పునరుజ్జీవింపజేశాయి. మంజీర రచయితల సంఘం, సింగిడి రచయితల సంఘం, తెలంగాణ రచయితల వేదిక వంటి సంస్థలు ఈ దిశగా కృషి చేశాయి. తెలంగాణ జీవితాన్ని, యాసను, గోసను ప్రతిబింబిస్తూ పొక్కిలి, మత్తడి, యాది-మనాది, జూలూస్ వంటి సంకలనాలు వెలువడ్డాయి. సుంకిరెడ్డి నారాయణరెడ్డి 'ముంగిలి' పేరుతో తెలంగాణ సాహిత్య చరిత్రను పునర్నిర్మించాడు. సంగిశెట్టి శ్రీనివాస్ 'దస్త్రం' పేరుతో తెలంగాణ కథల సూచీని తయారు చేశారు.
- చిత్రకళా రంగంలో కాపు రాజయ్య, తోట వైకుంఠం, కె.లక్ష్మాగౌడ్, ఏలె లక్ష్మణ్ తదితరులు తెలంగాణ అస్థిత్వాన్ని చాటారు. మిద్దె రాములు (ఒగ్గు కథ), చిందు ఎల్లయ్య (యక్షగానం), దర్శనం మొగులయ్య (12 మెట్ల కిన్నెర) వంటి కళాకారులు తెలంగాణ సంస్కృతిని విస్తృతపరిచారు.
- సినిమా రంగంలో తెలంగాణ సమస్యలను ప్రతిబింబిస్తూ ఎన్.శంకర్ 'ఎన్‌కౌంటర్', 'జై బోలో తెలంగాణ' సినిమాలను రూపొందించాడు. తెలంగాణకే ప్రత్యేకమైన 'పాట'కు విస్తృతమైన ప్రచారం లభించింది. ఈ కాలంలో సుమారు మూడు వేలకు పైగా పాటలు రచించబడ్డాయి.
- తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనంలో భాగంగా బతుకమ్మ, బోనాలు వంటి పండుగలకు విస్తృత ప్రచారం కల్పించారు. తెలంగాణ తల్లికి రూపకల్పన చేసి బలమైన ప్రతీకగా వాడారు. తెలంగాణ చరిత్ర నుంచి ఎందరో విశిష్ట వ్యక్తులను బలమైన ప్రతీకలుగా ముందుకు తీసుకొచ్చారు. కుమ్రంభీం, సర్వాయి పాపన్న, బందగీ, తురేబాజ్‌ఖాన్, షోయబుల్లాఖాన్, రుద్రమదేవి, సమ్మక్క-సారక్క, చాకలి ఐలమ్మ వంటి చారిత్రక వ్యక్తులకు విస్తృత ప్రచారం కల్పించడం ద్వారా తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనానికి కృషి చేశారు.

2. మలిదశ ఉద్యమంలో కవులు, రచయితలు, గాయకులు, కళాకారులు పోషించిన పాత్ర

- 1969 ఉద్యమంతో పోల్చినప్పుడు 1996 నుంచి మొదలైన మలిదశ ఉద్యమంలో కవులు, రచయితలు, గాయకులు, కళాకారులు చురుకుగా పాల్గొని ఉద్యమ భావజాలానికి అనుగుణంగా తెలంగాణ సాహిత్య రూపాలకు, కళా రూపాలకు విస్తృత ప్రచారం కల్పించారు. ఉద్యమంలోని ప్రతి కీలక సందర్భంలో తమదైన రీతిలో స్పందించారు.
- తెలంగాణ ఉద్యమంలో భాగంగా తెలంగాణ సమస్యలపై, ఉద్యమ భావజాలంపై కవులు స్పందిస్తూ ఎన్నో కవితా సంకలనాలను తెచ్చారు. జూలూరి గౌరీశంకర్ సంపాదకత్వంలో వెలువడిన 'పొక్కిలి', సుంకిరెడ్డి నారాయణరెడ్డి, అంబటి సరేంద్ర రాజు సంపాదకత్వంలో వెలువడిన 'మత్తడి' వీటిలో ముఖ్యమైనవి. అలాగే అల్లం నారాయణ రచించిన 'యాది-మనాది'
- తెలంగాణ కవులు కేవలం కవిత్వ సృజనతో ఆగలేదు. 2011, ఫిబ్రవరి 27న బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లోని సురవరం ప్రతాపరెడ్డి హాలులో జూలూరి అధ్యక్షతన 'తెలంగాణ కవుల గర్జన' జరిగింది. తెలంగాణ బిల్లును పార్లమెంటులో వెంటనే ప్రవేశపెట్టాలని కోరుతూ ఉద్యోగులు ప్రారంభించిన సహాయ నిరాకరణకు మద్దతు ప్రకటించారు.
- 2011, ఏప్రిల్ 13న ట్యాంక్‌బండ్‌పై పోతన విగ్రహం వద్ద తెలంగాణ రచయితల వేదిక వారు 'విరుగుడు' వ్యాస సంకలనాన్ని విడుదల చేశారు. 2011, జూలైలో సిద్దిపేటలో జరిగిన మంజీర రచయితల సంఘం రజతోత్సవ సభలో 'తెలంగాణ' డిమాండ్ చేశారు.
- 2013, ఆగస్టులో బహుజన కెరటాలు, కావడి కుండల కవుల వేదిక, మట్టిపూలు, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ రచయితల వేదిక, హర్సాలీ ముస్లిం రచయితల వేదిక, సావిత్రిబాయి పూలే అధ్యయన వేదిక వంటి సంస్థలు సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో రౌండ్ టేబుల్ సదస్సు నిర్వహించాయి. ఈ సందర్భంగా వారు రాష్ట్ర విభజనను ఆహ్వానిద్దాం, ఉభయ రాష్ట్రాల మధ్య శాంతి సంహృద్భావాలను కాపాడుదాం, మూడు ప్రాంతాల సామాన్య ప్రజల అభివృద్ధికి కృషి చేద్దాం, వినాశకర, విధ్వంసకర, రాజకీయ ఎత్తులను తిప్పికొడదాం అనే ప్రకటన చేశారు.
- తెలంగాణ ఉద్యమానికి ఉపకారంగా తెలంగాణ సాహిత్య చరిత్రను వెలుగులోకి తెస్తూ సుంకిరెడ్డి నారాయణరెడ్డి 'ముంగిలి' అనే గ్రంథాన్ని రచించాడు. ముదిగంట సుజాతరెడ్డి తొలితరం తెలంగాణ కథలు, మలితరం తెలంగాణ కథలు అనే రెండు సంపుటాలు వెలువరించారు. సంగిశెట్టి శ్రీనివాస్ 'దస్త్రం' పేరుతో తెలంగాణ కథల సూచీని తయారు చేశారు. పరావస్తు లోకేశ్వర్ రచించిన 'సలాం హైదరాబాద్', బీఎస్ రాములు రాసిన 'లోచూపు' వంటి నవలలు ఉద్యమ నేపథ్యంలో వచ్చినవే.
- తెలంగాణ ఉద్యమంలో ప్రజా గాయకులెందరో కీలక పాత్ర పోషించారు. 1997లో వివేకవర్ధిని హాల్ సమావేశంలో గద్దర్ 'అమ్మా తెలంగాణమా ఆకలి కేకల గానమా' అనే పాటను పాడి ఉద్యమానికి ఆయుధంగా మలిచాడు. గోరటి వెంకన్న రచించిన పల్లె కన్నీరు వెడుతుందో, అందేశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ వంటి పాటలెన్నో ఉద్యమాన్ని వేడెక్కించాయి.

ప్రకాశ్,
ఏమర్స్ విల్
హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

రైట్స్ లిమిటెడ్‌లో...

ప్రభుత్వ సంస్థ రైట్స్ లిమిటెడ్‌లో రెగ్యులర్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 11
- **పోస్టులు:** గ్రూప్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్
- **విభాగాలు:** సివిల్, ఐటీ, మెకానికల్, ఫైనాన్స్, హెచ్‌ఆర్
- **అర్హతలు, ఎంపిక తదితరాలు** వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 6
- **వెబ్‌సైట్:** https://www.rites.com

హిందుస్థాన్ కాపర్‌లో...

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 7
- **పోస్టులు:** గ్రేడ్-1 మైనింగ్ మేట్
- **అర్హతలు:** డిప్లొమా ఇన్ మైనింగ్ ఇంజినీరింగ్, పదోతరగతి
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 25
- **వెబ్‌సైట్:** www.hindustancopper.com

జర్నలిజం కోర్సులు...

హైదరాబాద్‌లోని ఏపీ కాలేజ్ ఆఫ్ జర్నలిజంలో కింది కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.

- **కోర్సులు:** పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం, డిప్లొమా ఇన్ జర్నలిజం, డిప్లొమా ఇన్ టీవీ జర్నలిజం, సర్టిఫికెట్ కోర్స్ ఆఫ్ జర్నలిజం
- **బోధనా మాధ్యమం:** ఇంగ్లిష్, తెలుగు
- **అర్హతలు:** డిగ్రీ, ఎస్ఎస్సీ
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 2
- **వెబ్‌సైట్:** www.apcj.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- కరెంట్ అఫైర్స్, జనరల్ స్టడీస్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర

'అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి' అన్నది ఎవరు?

ఆగస్టు 20 తరువాయి

43. కింది వాటిని జతపరచండి.
ఎ. జై తెలంగాణ 1. పీ జనార్దన్ రెడ్డి
బి. తెలుగు గడ్డ 2. ఎస్ సత్యనారాయణ
సి. తెనుగు వాణి 3. మునీర్ జమాల్
డి. లీడర్ 4. మామిడి రమాకాంత్ రావు
1) ఎ-2, బి-3, సి-4, డి-1
2) ఎ-4, బి-1, సి-2, డి-3
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

44. కింది వాటిలో గడియారం రామకృష్ణ శర్మకు సంబంధించి సరికానిది గుర్తించండి.
1) అలంపూర్‌లోని జోగులాంబ ఆలయానికి ధర్మకర్త
2) ఆంధ్రసారస్వత పరిషత్ అలంపూర్ శాఖకు అధ్యక్షులు
3) భాగ్యనగర్ రేడియోలో వార్త బులెటెన్లను చేసేవారు
4) శతపత్రములు అనే ఈయన స్వీయ చరిత్రకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది

45. 1952 ఎన్నికల్లో హైదరాబాద్ శాసనసభకు, లోక్‌సభకు ఎన్నికైన కమ్యూనిస్ట్ నాయకులను వారి నియోజకవర్గాలతో జతపరచండి.
ఎ. మఖ్దూం మొయినుద్దీన్ 1. నల్లగొండ
బి. రావి నారాయణరెడ్డి 2. హుజూర్‌నగర్
సి. బద్దం ఎల్లారెడ్డి 3. సూర్యాపేట
డి. బొమ్మగాని ధర్మభిక్షం 4. కరీంనగర్
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-4, సి-1, డి-2
3) ఎ-2, బి-1, సి-4, డి-3
4) ఎ-4, బి-3, సి-2, డి-1

46. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
ఎ. గోల్కొండ పత్రిక ప్రారంభించడానికి సురవరం ప్రతాపరెడ్డికి ఆర్థిక సహాయం చేసింది - రాజా బహదూర్ వెంకట రామరెడ్డి
బి. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌లో చేరిన మొదటి హైదరాబాద్ వాసి - ముల్లా అబ్దుల్ ఖయ్యూం
సి. దయానంద సరస్వతి రాసిన సత్యార్థ ప్రకాశిని హిందీ నుంచి మరాఠీకి అనువదించింది - కేశవరావు కోరాట్కర్
డి. నా జైలు జ్ఞాపకాలు, అనుభవాలు పుస్తక రచయిత - సంగం లక్ష్మీబాయి
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) పైవన్నీ సరైనవే

47. కింది పేర్కొన్న పుస్తకాలు, వాటి రచయితలను జతపరచండి.
ఎ. తెలంగాణ ప్రజల సాయుధ పోరాట చరిత్ర 1. రావినారాయణరెడ్డి
బి. తెలంగాణ పీపుల్స్ స్ట్రగుల్ అండ్ ఇట్స్ లెసన్స్ 2. గంగుల శాయిరెడ్డి
సి. నా జీవన పథంలో 3. దేవులపల్లి వెంకటేశ్వర రావు
డి. కాపు బిడ్డ 4. పుచ్చలపల్లి సుందరయ్య
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-2, బి-4, సి-3, డి-1
4) ఎ-3, బి-4, సి-1, డి-2

48. కింది వాటిలో మఖ్దూం మొయినుద్దీన్ రచనలను గుర్తించండి.
1. తెలంగాణ 2. ఖూన్ కె నాఖున్
3. ఇంతెజార్ 4. సుర్క్ సవేర
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) సి, డి 4) ఎ, బి, సి, డి

49. 1946లో వరంగల్‌లో పతాకావిష్కరణ సందర్భంగా జరిగిన రజాకార్ల దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరుడు?
1) అల్వాల నరసింహారెడ్డి
2) ఎర్రబోతుల రామిరెడ్డి
3) సింగారెడ్డి భూపతిరెడ్డి
4) బత్తిని మొగిలయ్య గౌడ్

50. కింది వాటిలో సుద్దాల హనుమంతు రాయని పాట ఏది?
1) నేను సైతం 2) ఎన్నాళ్లీ కష్టకాలం
3) జాగరతోయ్ జాగరత
4) సంఘం వచ్చిందిరో రైతన్న, మనకు బలం తెచ్చిందిరో కూలన్న

జవాబులు

44.2	45.3	46.4	47.4
48.4	49.4	50.1	

తెలంగాణ ఉద్యమ చరిత్ర సంస్కృతి

1. ఎవరి జన్మదినోత్సవాన్ని తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహిస్తారు?
1) కొండా లక్ష్మణ్ బాపూజీ
2) కాళోజీ నారాయణరావు
3) దాశరథి కృష్ణమాచార్యులు
4) ప్రొఫెసర్ జయశంకర్

2. కింద పేర్కొన్న వ్యక్తులు వారికి ఉన్న బిరుదులతో జతపరచండి.
ఎ. తెలంగాణ కురు వృద్ధుడు 1. భూపతి కృష్ణమూర్తి
బి. మిస్టర్ తెలంగాణ 2. కాళోజి నారాయణ రావు
సి. తెలంగాణ గాంధీ 3. కేవీ రంగారెడ్డి
డి. తెలంగాణ బాబాయ్ 4. కేశవరావు జాదవ్
1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-2, బి-4, సి-1, డి-3
3) ఎ-3, బి-1, సి-2, డి-4
4) ఎ-1, బి-2, సి-3, డి-4

3. కింద పేర్కొన్న పాటలు, వాటి రచయితలను జతపరచండి.
ఎ. ఒక పువ్వు ఒక నవ్వు 1. నందిని సిధారెడ్డి
బి. రాజ్య హింస పెరుగుతున్నదో 2. గోరటి వెంకన్న
సి. నా తల్లి తెలంగాణరా తిరగబడ్డ వీణరా 3. గద్దర్
డి. పదండి జైత్రయాత్ర కదిలింది 4. జూలూరి గౌరీశంకర్
1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-2, బి-4, సి-1, డి-3
3) ఎ-4, బి-3, సి-2, డి-1 4) ఎ-3, బి-1, సి-2, డి-4

4. కింది వాటిలో దాశరథి రంగాచార్యుల వారి రచనలను గుర్తించండి
ఎ. కవిత పుష్పకం
బి. వేదం జీవన నాదం
సి. మోదుగు పూలు
డి. జీవన యానం
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, డి, బి 4) పైవన్నీ సరైనవే

5. ఆచార్య కొత్తపల్లి జయశంకర్‌కు సంబంధించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.
ఎ. ఈయన్ని తెలంగాణ సిద్ధాంతకర్త అంటారు
బి. వొడువని ముచ్చట అనేది జయశంకర్ సార్ జీవిత చరిత్ర
సి. తెలంగాణ రాష్ట్రం ఒక డిమాండ్ అనేది ఈయన ప్రముఖ రచన
డి. ఈయన ఉస్మానియా యూనివర్సిటీ వీసీ గా పనిచేశారు
1) ఎ, బి, సి 2) ఎ, బి, డి
3) ఎ, సి, డి 4) పైవన్నీ సరైనవే

6. కింది వాటిలో సినారె రచనలను గుర్తించండి.
ఎ. తిమిరంతో సమరం
బి. కర్పూర వసంత రాయలు
సి. దివ్వెల మువ్వలు
డి. విశ్వంభర
1) ఎ, బి, సి 2) ఎ, బి, డి
3) బి, సి, డి 4) పైవన్నీ సరైనవే

7. తెలంగాణ ఉద్యమాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లిన సంస్థ?
1) తెలంగాణ నాన్ రెసిడెంట్ అసోసియేషన్
2) తెలంగాణ ఎన్ఆర్ఐ ఫోరం
3) తెలంగాణ నెటిజన్స్ ఫోరం
4) తెలంగాణ నెటిజన్స్ ఫోరం

8. కింది వాటిలో అందెశ్రీ రాసిన పాటలను గుర్తించండి.
ఎ. పల్లె కన్నీరు పెడుతుందో
బి. పల్లె నీకు వందనాలమ్మో
సి. మాయమైపోతున్నడమ్మా మనిషన్న వాడు
డి. జయజయహే తెలంగాణ జననీ
1) ఎ, బి, సి
2) బి, సి, డి
3) ఎ, సి, డి
4) పైవన్నీ సరైనవే

9. తెలంగాణకు చెందిన రచయితలు వారి జిల్లాలను జతపరచండి.
ఎ. గద్దర్ 1. నాగర్‌కర్నూల్
బి. గోరటి వెంకన్న 2. రాజన్న సిరిసిల్ల
సి. సి నారాయణ రెడ్డి 3. సిద్దిపేట
డి. అందె శ్రీ 4. మెదక్
1) ఎ-4, బి-1, సి-2, డి-3
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-4, సి-2, డి-1
4) ఎ-1, బి-2, సి-3, డి-4

10. కింది వాటిలో వరంగల్ డిక్లరేషన్‌లో లేని అంశాన్ని గుర్తించండి.
1) భారీ నీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయడం
2) తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం
3) భూ సంస్కరణలను అమలు చేయడం
4) 1170 చట్టాన్ని అమలు చేయడం

11. కింది కాళోజి నారాయణ రావు వాక్యాల్లో సరైనవి గుర్తించండి.
ఎ. అన్య భాషలు నేర్చి ఆంధ్రంబు రాదని సకిలించే ఆంధ్రుడా చావవెందుకురా
బి. అక్షర రూప దాల్చిన సిరాచుక్క లక్ష మెదళ్లకు కదలిక
సి. అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి
డి. కాలంబు రాగానే కాటేసి తీరాలే
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) డి, ఎ, బి 4) పైవన్నీ సరైనవే

12. రిమ్ జిమ్ రిమ్ జిమ్ హైదరాబాద్, రిక్షా వాలా జిందాబాద్ అనే తెలుగు సినిమా పాటను రాసిన కవి పేరు?
1) దాశరథి కృష్ణమాచార్యులు
2) డా. సి నారాయణ రెడ్డి
3) సుద్దాల హనుమంతు
4) బి. నరసింగ రావు

13. జతపరచండి.

పుస్తకం	రచయిత
ఎ. తెలంగాణ మార్చ్	1. పిట్టల రవీందర్
బి. ఎ రిబుట్టల్ టు విశాలాంధ్ర గోబెల్స్ ప్రాపగాండా	2. కే దిలీప్
సి. గిది తెలంగాణ	3. కార్టూనిస్ట్ శేఖర్
డి. జల సాధన సమరం	4. డి. సత్యనారాయణ

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-4, సి-3, డి-1
3) ఎ-3, బి-2, సి-1, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

14. తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ ప్రారంభించిన జర్నల్ పేరు?
1) ప్రత్యేక తెలంగాణ
2) జన తెలంగాణ
3) మా తెలంగాణ
4) దగా పడిన తెలంగాణ

**15. కింది వ్యాస సంప